రైతు ప్రయోజనాలకే నూతన ఆర్‌వోఆర్

- ట్రైనీ కలెక్టర్ మనోజ్ ఐపఎస్
- నూతన ఆర్‌వోఆర్ ముసాయిదా బిల్లుపై చర్చా వేదిక

సమావేశంలో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ మనోజ్

రైతులు లేక వెలవెలబోయిన నూతన ఆర్‌వోఆర్ చట్టం చర్చా వేదిక

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 24: రైతుల ప్రయోజనాలకే నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని ట్రైనీ కలెక్టర్ మనోజ్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో నూతన ఆర్‌వోఆర్ ముసాయిదా బిల్లు-2024పై కలెక్టరేట్‌లో చర్చా వేదిక జరిగింది. నూతన ఆర్ఓఆర్ ముసాయిదాపై వివిధ వర్గాల వారి అభిప్రాయాలను సేకరించేందుకు వీలుగా చర్చా వేదిక నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగులు, రైతులు, రైతు సంఘాల నాయకులు హాజరై నూతన రెవెన్యూ చట్టంలోని ముసాయిదా అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చిందన్నారు. చర్చా వేదిక ద్వారా వెల్లడైన అందరి అభిప్రాయాలను క్రోడీకరించి ప్రభుత్వానికి పంపిస్తామని చెప్పారు. నూతన ముసాయిదా చట్టంలోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డీఆర్వో పద్మజారాణి ఈ సందర్భంగా వివరించారు. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ భూ సంబంధిత అంశాలతో కూడిన సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రత్యేక ట్రిబ్యూనల్‌ను ఏర్పాటు చేసి, రెవెన్యూ అధికారులకు అప్పిలేట్ అథారిటీ అధికారం కల్పించాలని కోరారు. చిన్న, సన్న కారు రైతులకు లబ్ధి చేకూరేలా, సత్వరమే వారి సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా నూతన చట్టంఅ దోహదపడాలని ఆకాంక్షిస్తూ, ఈ దిశగా అధికారులందరూ అంకితభావంతో విధులు నిర్వర్తిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తపర్చారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాలని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ చర్చా వేదికలో ఆర్డీవో రాజు, రైతులు, రిటైర్డ్ ఉద్యోగులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వెలవెలబోయిన చర్చావేదిక

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 24: నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుకు సంబంధించిన చర్చా వేదికకు రైతులే కరువయ్యారు. శనివారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో నూతన ఆర్‌వోఆర్ ముసాయిదా బిల్లు-2024పై కలెక్టరేట్‌లో చర్చా వేదిక జరిగింది. నూతన ఆర్‌వోఆర్ ముసాయిదాపై వివిధ వర్గాల వారి అభిప్రాయాలు సేకరించేందుకు వీలుగా నిర్వహించిన ఈ వేదిక రైతులు లేక వెలవెలబోయింది. కేవలం కొంత మంది రిటైర్డ్ ఉద్యోగులు, రైతులు, రైతు సంఘాల నాయకులు మాత్రమే హాజరయ్యారు. నూతన రెవెన్యూ చట్టంలోని ముసాయిదా అంశాలపై సలహాలు, సూచనలు చేయాల్సిన రైతులు ఆశించిన మేర రాకపోవడానికి కారణం రైతులకు ఈ చర్చా వేదికపై విస్తృత ప్రచారం లేదనే విమర్శలు వస్తున్నాయి.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

కోహీర్, ఆగస్టు 24: హాస్టల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అధికారులను ఆదేశించారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వసతిగృహాల సలహా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో 3వ తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల బాగోగులు చూసుకోవాలని సూచించారు. హాస్టళ్లలో సీట్ల ఖాళీలను గుర్తించి భర్తీ చేయాలన్నారు. సమావేశంలో నారాయణఖేడ్ సహాయ సంక్షేమ అధికారి శ్రీనివాస్, జహీరాబాద్ డివిజన్ అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వార్డెన్లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

జహీరాబాద్ పట్టణంలోని పలు కాలనీలకు చెందిన 29మంది లబ్ధిదారులకు రూ.7.90లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అందజేశారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్, అశోక్‌శేరి, మొహీయొద్దీన్, అబ్దుల్లా, మంజుల, సత్యం ముదిరాజ్, గణేశ్, చంద్రయ్య, వహీద్‌అలీ, లక్ష్మీకాంత్, అశోక్‌రెడ్డి, లవన్, ఫయాజ్, సందీప్‌రాజ్ పాల్గొన్నారు.

సంస్కృతిని చాటే రామ్‌రాజ్ కాటన్ వస్త్రాలు

రామ్‌రాజ్ కాటన్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ఎల్‌బీ నగర్ పోలీస్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్

రామ్‌రాజ్ కాటన్ షోరూమ్‌లో సందడి

పటాన్‌చెరు, ఆగస్టు 24: భారతీయ సంస్కృతిని చాటే వస్త్రాలను రామ్‌రాజ్ కాటన్ అమ్ముతున్నదని ఎల్‌బీ నగర్ జోన్ పోలీస్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని ఇస్నాపూర్ చౌరస్తాలో రామ్‌రాజ్ కాటన్ షోరూమ్‌ను జీయర్ ట్రస్ట్ పండితులు యూవీపీపీ శ్రీరామన్ వింజమూరి, విజయకుమార్‌లతో కలసి ప్రారంభించారు. వస్త్రాలను పరిశీలించి ఔట్‌లెట్ షోరూమ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ్‌రాజ్ కాటన్ వస్త్రాలు మన దేశీయ వస్త్ర ధారణకు ప్రాచుర్యం తీసుకువచ్చాయన్నారు. రామ్‌రాజ్ కాటన్ దుస్తులతో సౌకర్యవంతంగా ఫీల్ అవుతామని చెప్పారు. అనంతరం రామ్‌రాజ్ కాటన్ ప్రతినిధి శశిందర్ నాయర్ మాట్లాడుతూ ఇస్నాపూర్‌లో 45వ షోరూం ప్రారంభించామని, బేబీ నుంచి సీనియర్ సిటిజన్ వరకు కావాల్సిన వస్త్రాలు లభ్యమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అశ్వినీకుమార్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

నీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రోజా బాల్ రెడ్డి

వసతుల కల్పనే లక్ష్యం

బొల్లారం, ఆగస్టు 24: మౌలిక వసతుల కల్పిస్తూ వార్డుల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ కోలన్ రోజాబాల్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 17, 18, 19, 20 వార్డుల్లో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మున్సిపల్ సాధారణ నిధులతో అన్ని వార్డుల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వార్డు కౌన్సిలర్లు హనుమంత్ రెడ్డి, ప్రభునాయక్, సరిత శ్రీకాంత్ రెడ్డి, ఏఈ కిష్టయ్య, సిబ్బంది ప్రశాంత్, స్థానికులు దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్, తాహెర్, కృష్ణ, ఇబ్రహీం పాల్గొన్నారు.

నష్టపరిహారం అందజేత

పటాన్‌చెరు, ఆగస్టు 24: కరెంట్ షాక్‌తో చనిపోయిన బర్రెలకు సంబంధించి విద్యుత్‌శాఖ ఇచ్చిన నష్ట పరిహారాన్ని శనివారం పటాన్‌చెరు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బాధిత రైతులకు అందజేశారు. గుమ్మడిదల గ్రామం, జిన్నారం మండలం కాజిపల్లికి చెందిన ఎనిమిది మంది రైతుల బర్రెలు కరెంట్ షాక్‌తో చనిపోయాయి. వారికి రూ.3.20 లక్షలు నష్టపరిహారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

పారిశుధ్యంతోనే డెంగీ నివారణ



చిన్న కంజర్లలో డెంగీపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

పటాన్‌చెరు, ఆగస్టు 24: పారిశుధ్యంతోనే డెంగీని నివారించవచ్చని పటాన్‌చెరు ఎంపీడీవో యాదగిరి అన్నారు. శనివారం పటాన్‌చెరు మండలం చిన్నకంజర్ల గ్రామంలో డెంగీపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళా ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను ఎంపీడీవో యాదగిరి ప్రారంభించి మాట్లాడారు. వర్షాకాలంలో దోమలు విజృంభించకుండా డ్రైనేజీలను శుభ్రం చేసుకోవాలన్నారు. ఇంటి చుట్టూ పూల కుండీలు, కొబ్బరి చిప్పల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలనారు. పంచాయతీ సిబ్బంది గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. గ్రామాల్లో డెంగీ, చికున్ గన్యా వ్యాధులు సంక్రమిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాకారులు అయిదాల సునీల్, రమేశ్, దుర్గేశ్, సంధ్య, వినేశ్, నవీన్, శంకర్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న తారా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 24: మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని స్థానిక తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ పిలుపునిచ్చారు. తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆదర్శ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలతో అప్రమత్తంగా ఉండాలని, ఎవరు ప్రోత్సహించినా మత్తుకు దూరంగా ఉండాలని సూచించారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జార్జ్ మాథ్యూ మాట్లాడుతూ యువత మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. అంతకుముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ మేనేజర్ వెంకటేశం, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్, అధ్యాపకులు డాక్టర్ వెంకటేశం, డాక్టర్ సదయ్య కుమార్ పాల్గొన్నారు.

చెరుకు రైతులను ఆదుకుంటాం

రైతులతో మాట్లాడుతున్న గోదావరి ఆగ్రో ప్రొడక్షన్ చక్కర కార్మాగార వైర్మన్ సచిన్ గోయల్

న్యాల్‌కల్, ఆగస్టు 24: చెరుకు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని రాయికోడ్ మండలం మటూర్‌లోని గోదావరి ఆగ్రో ప్రొడక్షన్ చక్కెర కార్మాగార చైర్మన్ సచిన్ గోయల్ అన్నారు. శనివారం మండలంలోని హద్నూర్, ఖలీల్‌పూర్, హద్నూర్ గ్రామాల్లో చెరుకు రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్మాగారంలో వచ్చే నవంబర్ నుంచి క్రషింగ్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కర్మాగారంలో రోజుకు 2500 మెట్రిక్ టన్నుల మేరకు క్రషింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. చెరుకు తరలించే రైతులకు కార్మాగారం తరపున కూలీలు, రవాణా చార్జీలను సమకూర్చుతామని పేర్కొన్నారు. సమావేశంలో గోదావరి ఆగ్రో ప్రొడక్షన్ చక్కెర ఫ్యాక్టరీ కేన్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్లు విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మాజీ ఎంపీటీసీ రాజును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, ఆగస్టు 24: మండల పరిధిలోని చాప్టా కే, మన్సూర్‌పూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రుద్రారం గ్రామానికి చెందిన జయవర్ధన్‌కు మంజూరైన రూ.22,500 సీఎం ఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మనూర్ మండల అధ్యక్షుడు విఠల్‌రావు పటేల్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సలీం, నాయకులు సమీ అజీద్, రఫీ, నాగరాజు, ఖదీర్, విఠల్‌రెడ్డి ఉన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్‌డే

మెమెంటోలతో విద్యార్థినులు, అధ్యాపకులు

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 24: పట్టణంలోని సేయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే శనివారం ఘనంగా జరిగింది. జూనియర్లకు సీనియర్ విద్యార్థినులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సేయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల చైర్మన్ ఈధర సలోమాన్‌రెడ్డి గతేడాది నీట్, జేఈఈ మెయిన్స్, ఐపీ పరీక్షల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థినులకు మెమోంటోలు అందజేశారు. అనంతరం విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిరెడ్డి, డైరెక్టర్లు జయబాలరెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జవహర్, కోఆర్డినేటర్ కృష్ణవేణి, పాఠశాల ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడి పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరి

సంగారెడ్డి, ఆగస్టు 24: జిల్లా కేంద్ర దవాఖానలోని మెడికల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేసి రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం మెడికల్ కళాశాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు సీఐటీయూలో చేరిన సందర్భంగా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రోజువారీగా పనిచేస్తున్న మెడికల్ కళాశాల కార్మికులను పర్మినెంట్ చేయక పోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సదానందం, మహేందర్, లక్ష్మణ్, నాగార్జున, సునీత, భాగ్యలక్ష్మి, లక్ష్మి, ప్రియ, భాను, ప్రసాద్ పాల్గొన్నారు.

నస్తీపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

వైద్య శిబిరంలో నాయకులు, సిబ్బంది

హత్నూర, ఆగస్టు 24: మండలంలోని నస్తీపూర్‌లో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సంగారెడ్డిలోని వెల్‌నెస్ దవాఖాన వైద్యులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు ప్రైవేటు దవాఖానల యాజమాన్యాలు ముందుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో యూసుఫ్, గ్రామ కార్యదర్శి యాదయ్య, వైద్యురాలు మౌనిక, సిబ్బంది శివరామకృష్ణ, వరిగుంతం కృష్ణ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నిత్య సాధనతోనే లక్ష్యం సాధ్యం

కృష్ణాపూర్ జట్టుకు షీల్డ్ అందజేస్తున్న ఏఎస్ఐ అంజయ్య

కల్హేర్, ఆగస్టు 24: ఏ రంగంలోనైనా నిత్య సాధన చేస్తేనే విజయం సాధిస్తామని ఏఎస్ఐ అంజయ్య అన్నారు. మండలంలోని మార్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ఐ క్రీడల్లో కల్హేర్, మార్డి, కృష్ణాపూర్, బీబీపేట్ పాఠశాలలకు చెందిన అండర్ 14, 17 విభాగంలో నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఫైనల్ పోటీల ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గుండు లక్ష్మణ్, హెడ్ కానిస్టేబుల్ గంగారాం, పీసీ గంగయ్య పాల్గొన్నారు.

విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు

తీవ్రంగా గాయాలు.. విద్యార్థుల ఆందోళన

హత్నూర, ఆగస్టు 24: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ఉపాధ్యాయుడు చితకబాదడంతో విద్యార్థులు రొడ్డెక్కి ఆందోళన చేపట్టారు. ఈ ఘటన మండల కేంద్రమైన హత్నూరలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. పాఠశాల విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. 9వ తరగతి చదువుతున్న బాల్‌రాజ్ పాఠశాలలో సోషల్ సబ్జెక్ట్ బోధిస్తున్న ఉపాధ్యాయుడు గోపి కాలితో తన్ని పైవేటు భాగాలపై విచక్షణారహితంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో గుట్టుచప్పుడుకాకుండా తోటి ఉపాధ్యాయులు చికిత్స నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు పాఠశాల గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు సక్రమంగా కల్పించకపోవడంతోపాటు ప్రశ్నించిన విద్యార్థులను బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. విద్యార్థిని అకారణంగా చితకబాదిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని విద్యార్థులకు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ విషయమై పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మోహన్‌శంకర్‌ను సంప్రదించగా విద్యార్థికి వైద్యం చేయిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

గురుకుల పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు

వైద్య శిబిరానికి స్పందన

రామచంద్రాపురం, ఆగస్టు 24: భారతీ నగర్ డివిజన్‌లోని కన్యకాపరమేశ్వరీ ఆలయం కమ్యూనిటీహాల్‌లో శనివారం ఆయూష్ హోమియో ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జయప్రకాశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవలో ఆర్యవైశ్య సంఘం ముందుంటుందని చెప్పారు. డాక్టర్ రవి, సంఘం సభ్యులు బచ్చుకృష్ణ, శ్రీధర్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్ట్

కోహీర్, ఆగస్టు 24: జహీరాబాద్ పట్టణంలోని మహీంద్రా అండ్ మహీంద్రా పరిశ్రమలో సామగ్రిని దొంగిలించిన కేసులో ఇద్దరిని అరెస్ట్ చేశామని ఎస్సై కాశీనాథ్ తెలిపారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో వివరాలు వెల్లడించారు. పూణేకు చెందిన విజయ్ గౌతం త్రిభూవన్, అమర్ భీమ్‌రావు జహీరాబాద్ పట్టణంలోని హైదరాబాద్ లాడ్జీలో ఉంటున్నారు. నమ్మదగిన సమాచారంతో సోదాలు నిర్వహించి వారి వద్ద నుంచి రూ.1.70లక్షల నగదు, రెండు సెల్ ఫోన్లను సాధీనం చేసుకున్నారు. ఇద్దరినీ కోర్టుకు రిమాండ్ చేశామని చెప్పారు.

వాటర్ షెడ్ పనుల పరిశీలన

ఈజీఎస్ సిబ్బందితో మాట్లాడుతున్న శిక్షణ కలెక్టర్ మనోజ్

కోహీర్, ఆగస్టు 24: మండలంలోని పీచె ర్యాగడి, సజ్జాపూర్, పర్సపల్లి, బడంపేట గ్రామాల్లో ప్రధానమంత్రి కృషి సంచాయ్ పథకం ద్వారా చేపట్టిన పనులను ట్రైనీ కలెక్టర్ మనోజ్ పరిశీలించారు. పలు వివరాలను రికార్డుల్లో నమోదు చేసుకున్నారు. ఈజీఎస్ ఏపీవో సునందరావు, జేఈ అశోక్, టీఏలు సురేశ్, దశరథ్, అబ్దుల్ గని ఉన్నారు.

కొత్త పంచాయతీగా ఎన్కేపల్లి

రాయికోడ్, ఆగస్టు 24: మండల పరిధిలోని ఔరంగనగర్ గ్రామ పంచాయతీలో ఉన్న ఎన్కేపల్లి గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఎంపీడీవో ఎంఎం షరీఫ్ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటివరకు 31 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రస్తుతం ఎన్కేపల్లి ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు కావడంతో 32 పంచాయతీలు అయ్యాయన్నారు. ప్రత్యేక పంచాయతీగా కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి

అందోల్, ఆగస్టు 24: హిందూ ధర్మపరిరక్షణకు ప్రతి హిందువూ ఐకమత్యంతో కృషి చేయాలని విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి సత్యం, ధర్మప్రసార్ సహప్రముఖ్ సుభాశ్‌చందర్ అన్నారు. శనివారం సంగుపేటలోని ఓ పంక్షన్‌హాలులో విశ్వహిందూ పరిషత్ 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రఖండ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని ధర్మప్రసార్ జిల్లా అధ్యక్షుడు దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువులు ఐకమత్యంతో ఉండి దేశాన్ని, హిందూ ధర్మాన్ని పరిరక్షించాలన్నారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలుగా ఉన్న హిందూవులపై దాడులు చేస్తూ చిత్ర హింసలకు గురిచేస్తూ చంపేస్తున్నా.. ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దుద్యాల ఆశ్రమ పీఠాధిపతి సర్వేశ్వర్‌స్వామి, విశ్వహిందూ పరిషత్ విభాగ్ సంఘటన మంత్రి పుట్టి మల్లేశం, సంఘం నాయకులు పవన్‌కుమార్, జూకంటి లక్ష్మణ్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

అందోల్, ఆగస్టు 24: ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశాల మేరకు శనివారం జోగిపేటలోని కాంగ్రెస్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసినట్లు పార్టీ అధ్యక్షుడు శివరాజ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జగన్‌మోహన్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నాయకులు హన్మంత్, కిషన్‌వర్ధన్, పృథ్వీసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లిలో..

మునిపల్లి, ఆగస్టు 24: లబ్ధిదారులకు అధికారులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. తహసీల్దార్ ఆశాజ్యోతి, ఎంపీడీవో హరినందన్‌రావు మండల పరిషత్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం సహాయనిధి పేదలకు కొండంత అండగా ఉంటుందన్నారు.

తెల్లాపూర్‌లో జ్వర సర్వే

రామచంద్రాపురం, ఆగస్టు 24: తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి నేతృత్వంలో మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది 17వార్డుల్లో శనివారం జ్వర సర్వే చేస్తున్నారు. ఈదులనాగులపల్లిలో ఒకరికి డెంగీ రాగా, మరో పది మందికి సాధారణ జ్వరం వచ్చిందన్నారు. కమిషనర్ సంగారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 31 సర్వేను పూర్తి చేస్తామన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

బొల్లారంలో..

బొల్లారం, ఆగస్టు 24: సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపాలిటీలో ఫీవర్ సర్వే చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డుల్లో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సర్వే చేపడుతున్నట్లు మున్సిపల్ ఆర్వో నర్సింహులు తెలిపారు. శనివారం 2, 13, 19 వార్డుల్లో సర్వే నిర్వహించారు. పారిశుధ్యం, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్, బిల్ కలెక్టర్లు రఘురాం రెడ్డి, ప్రదీప్, అలీ, నారాయణ, వార్డు ఆఫీసర్లు, ఆశ వర్కర్లు, ఆర్పీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు, విద్యార్థులు

సంగారెడ్డి, ఆగస్టు 24: సమాజాన్ని పట్టి పీడిస్తున్న మత్తు పదార్థాలను ప్రతిఒక్కరూ వ్యతిరేకించి తరిమికొట్టాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి పిలుపినిచ్చారు. శనివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో 'మత్తు పదార్థాలను వ్యతిరేకిద్దాం.. బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం' అనే వివరాలతో రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. బాగా చదివి తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్